- డిసెంబర్ 6న అన్నదాతల ఢిల్లీ మార్చ్
- మణిపూర్‌లో ఉద్రిక్తతలు తీవ్రరూపం
- అమెరికాలో భారతీయ విద్యార్థులే అత్యధికం
- జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేది రెండుసార్లే..
- ఢిల్లీలో ఎయిర్ ఎమర్జెన్సీ.. బడులు బంద్

... లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ — Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 19.11.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 164 ‖ వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-23, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: చవితి సాయంత్రం 5-28 వరకు. నక్షత్రం: ఆరుద్ర పగలు 2-56 వరకు. వర్జ్యం: రాత్రి 2-53 నుంచి రాత్రి 4-29 వరకు. రాహుకాలం: పగలు 2-50 నుంచి సాయంత్రం 4-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-39 నుంచి ఉదయం 9-24 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-45 నుంచి రాత్రి 11-36 వరకు. అమృతకాలం: లేదు. అనురాధ కార్తె పగలు 2-53 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సోమవారం లగచర్ల బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్; చిత్రంలో బీఆర్‌ఎస్ నేతలు సత్యవతి రాథోడ్, మాలోత్ కవిత, హరిప్రియానాయక్ తదితరులు

## రాహుల్ గాంధీ..
# లగచర్లపై మాట్లడవేం?

### బాధితుల గోడు వినిపిస్తలేదా?: కేటీఆర్

- మణిపూర్‌పై మాట్లాడి లగచర్లపై మౌనమెందుకు?
- పోలీసులు, రేవంత్ ప్రైవేట్ సైన్యం అరాచకాలకు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతు కుటుంబాలు రోడ్డున పడ్డయ్
- రాష్ట్రాన్ని రేవంత్ ఫ్యామిలీ ప్యాకేజీగా మారుస్తున్నడు
- రాహుల్‌గాంధీ ద్వంద్వ వైఖరి ఇప్పటికైనా వీడాలి
- మారణకాండ జరిగితే తప్ప మోదీ స్పందించరా?
- దేశంలో తెలంగాణ లేదా?: ఢిల్లీలో కేటీఆర్ ధ్వజం
- లగచర్ల బాధితులతో కలిసి మీడియా సమావేశం
- ఢిల్లీలో వరదలా పారిన లగచర్ల మహిళల కన్నీళ్లు

> దేశంలో దళితులు, ఆదివాసీలు, బీసీ, మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటదని గొప్పలు చెప్పుకొంటున్న రాహుల్‌గాంధీ, తెలంగాణలో.. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో.. జరుగుతున్న అఘాయిత్యాలపై ఎందుకు స్పందించరు? మణిపూర్ అల్లర్లు, లక్షద్వీప్ ఆదివాసీలకు అన్యాయంపై మాట్లాడిన రాహుల్‌కు లగచర్ల కనిపిస్తలేదా?
> - కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో కొనసాగుతున్న కాంగ్రెస్ నియంతృత్వ పాలనపై ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. 'మారణ కాండ జరిగితేనే స్పందిస్తారా? దేశంలో తెలంగాణ లేదా?' అని ఢిల్లీ వేదికగా నిప్పులు చెరిగారు. లగచర్ల బాధితులు సోమవారం ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లను కలిసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అక్రమంగా అరెస్టు చేసిన తమవాళ్లను విడుదల చేయాలని, తమను ప్రభుత్వ హింస నుంచి కాపాడాలని కన్నీటిపర్యంతమయ్యారు. అనంతరం వారు కేటీఆర్, బీఆర్‌ఎస్ పార్లమెంటరీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ › 2వ పేజీలో

- ఎస్టీ కమిషన్‌కు బాధితుల గోడు



జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు నిరుపమ్ చక్మాకు ఫిర్యాదుచేస్తున్న లగచర్ల బాధితులు. చిత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సత్యవతి రాథోడ్ తదితరులు

- ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు లేఖ



జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిశోర్ మక్వానాకు ఫిర్యాదు చేస్తున్న లగచర్ల మహిళలు. చిత్రంలో బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎంపీ సురేశ్‌రెడ్డి

- మానవ హక్కుల కమిషన్‌కు విన్నపం



లగచర్ల బాధితులతో కలిసి జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు సత్యవతి రాథోడ్, మాలోత్ కవిత, ఎంపీలు సురేశ్‌రెడ్డి, డీ దామోదర్‌రావు,



జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ కాళ్లపై పడి వేడుకొంటున్న లగచర్ల మహిళ

### రాత్రయితే పొలాల్లో దాక్కుంటున్నం! › 3

- బువ్వబెట్టే భూములియ్యమన్నందుకే మాకీగతి
- మా సమాధుల మీద శంకుస్థాపన చేసుకోండి
- జాతీయ ఎస్టీ కమిషన్ ఎదుట లగచర్ల బాధితులు

### లగచర్లలో అప్రజాస్వామిక భూసేకరణ

- నాడు వ్యతిరేకించిన రేవంత్.. నేడు బలవంతంగా లాక్కుంటున్నారు
- విదేశీ సంస్థలకు భూములప్పగించేందుకే ఫార్మా కంపెనీల ఏర్పాటు
- లగచర్లను జైలుగా మార్చారు: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని › 5

### తిరుపతిరెడ్డి తాత జాగీరా?

- ఆ భూములను ఎట్ల గుంజుకుంటడు?
- మీ తాతల భూములుంటే రాసిచ్చుకోండి
- గిరిజనులు బయటకొస్తే మనం తిరగలేం
- వికారాబాద్ కాంగ్రెస్ నేత రాజశేఖర్ › 2

# సర్కారుకు ఎదురుదెబ్బ

### దిలీప్ కొణతం రిమాండ్‌కు కోర్టు నో

- అక్రమ అరెస్టు, రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం
- ఆధారాలు లేకపోవడంతో కోర్టుల్లో చేదు అనుభవాలు
- ఎన్ని కేసులు పెట్టినా ఇట్లే పోరాడుతా: కొణతం దిలీప్
- ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రోజులేనా: కేటీఆర్
- కక్షపూరిత ధోరణి మానుకోవాలి: మాజీ మంత్రి హరీశ్



సైబర్ క్రైం పోలీసులు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే సమయంలో మీడియాతో మాట్లాడుతున్న కొణతం దిలీప్

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ నాయకుడు కొణతం దిలీప్ అరెస్టుకు ప్రభుత్వం ఉబలాటపడుతున్నది. పోలీసులు ఇప్పటివరకు దిలీప్‌ను మూడుసార్లు అరెస్ట్ చేశారు. కానీ.. సరైన ఆధారాలు లేకపోవడంతో ప్రతిసారి భంగపడుతున్నారు. సోమవారం కూడా మరోసారి ప్రభుత్వానికి చేదు అనుభవం ఎదురైంది. మొదట.. ఆర్టీసీ పేరుతో నకిలీ లోగో సృష్టించి, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారనే ఆరోపణలపై ఈ ఏడాది మే నెలలో కేసు నమోదు చేశారు. ఈ కేసు అక్రమమని ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో విచారించిన న్యాయస్థానం.. దిలీప్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి, విచారణకు వివరాలు సేకరించాలని స్పష్టం చేసింది. ఆ తర్వాత సెప్టెంబర్ 5న సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారణం చెప్పకుండా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ భవన్‌లో నిర్బంధించారు. దీంతో బీఆర్‌ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్, క్రిశాంక్, పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు సీసీఎస్‌కు చేరుకున్నారు. దిలీప్‌ను ఎందుకు నిర్బంధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా పోలీసులు కొన్ని గంటలపాటు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. చివరికి.. ఆసిఫాబాద్‌లో జరిగిన అల్లర్లపై వీడియోలను ఓ ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ చేశారని, దానిని దిలీప్ నిర్వహిస్తున్నట్టు తెలిసి అదుపులోకి › 6వ పేజీలో

### రేవంత్ పాలనకు ఫెయిల్ మార్క్స్

- కాంగ్రెస్ పాలనపై 61% మంది పెదవి విరుపు
- పాలనకు 27% ఓకే, చెప్పలేమన్న 12% మంది
- ఆరు గ్యారెంటీలు, హైడ్రా కూల్చివేతలు, రైతుల కన్నీరు, మూసీ, లగచర్ల ఘటనపై ఫైర్
- కాంగ్రెస్‌పార్టీ అనుకూల మీడియా పోల్‌లో వెల్లడి › 10

### ప్రేమ పేరుతో బాలికకు వల

- 10 రోజుల సహజీవనం!
- పెళ్లికి ఒత్తిడి తేవడంతో దారుణహత్య › 11
- వీడిన మియాపూర్ మిస్సింగ్ కేసు మిస్టరీ


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 76 | 95 | 170 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 117 | 193 |

Conditions Apply

Issued in the interest of consumers


# సంక్రాంతికి సన్నబియ్యం లేనట్టే!




- ఉగాది నుంచి ఇచ్చేందుకు ఆలోచనలు
- 10 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు
- సన్న వడ్ల కొనుగోలుకు 4వేల కేంద్రాలు
- సివిల్ సప్లయి కమిషనర్ డీఎస్ చౌహాన్

హైదరాబాద్, నవంబర్ 18(నమస్తే తెలంగాణ): ప్రభుత్వం సంక్రాంతి నుంచి సన్నబియ్యం ఇస్తామన్న హామీ కూడా ఆచరణకు నోచుకునే పరిస్థితి కనిపించడం లేదు. సంక్రాంతికి సన్నబియ్యం పంపిణీ ఉండకపోవచ్చని పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇప్పుడు వస్తున్న కొత్త సన్నబియ్యం మూడు నెలలు నిల్వ చేస్తే బాగుంటుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సివిల్ సప్లయి భవన్‌లో ధాన్యం కొనుగోళ్ల వివరాల వెల్లడి కోసం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "సన్న బియ్యం ఉగాది నుంచి ఇస్తుందో, ఎప్పట్నుంచి ఇస్తుందో ప్రభుత్వం డిసైడ్ చేస్తుంది. అవసరమైన సన్నబియ్యం ఇవ్వడానికి మాకేమీ ఇబ్బంది లేదు. అయితే కొత్త సన్న బియ్యం మూడు నెలలు స్టోరేజీ చేస్తే బాగుటుంది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది" అని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతున్నదని, ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 10.11 లక్షల టన్నులు దొడ్డు వడ్లు, 3.02 లక్షల టన్నులు సన్న వడ్లు కొనుగోలు చేసినట్టు వివరించారు. రైతుల నుంచి రూ. 3వేల కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేయగా అందులో రూ.1560 కోట్లు అన్నదాతలకు చెల్లించినట్టు › 10వ పేజీలో



తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మండలిలో విపక్షనేత మధుసూదనాచారి

# విశ్వాసఘాతుక కాంగ్రెస్

- ఏం ఉద్ధరించారని విజయోత్సవాలు
- కేసీఆర్ హయాంలోనే కాళోజీ కళాక్షేత్రం
- కాళోజీ సత్యవాది..రేవంత్‌రెడ్డి అసత్యవాది
- పొద్దునలేస్తే అబద్ధాలు చెప్పే రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తే కాళోజీ ఆత్మ ఘోషిస్తుంది
- కాంగ్రెస్ గొప్పలు చెప్పకోవడం సిగ్గుచేటు
- మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ విమర్శ

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): 'సీఎం రేవంత్‌రెడ్డి.. ఏడాది పాలనలో ఏం ఉద్ధరించారని వరంగల్‌లో విజయోత్సవ సభ పెడ్తున్నరు? మీరు పెట్టాల్సింది విజయోత్సవ సభకాదు.. విద్వేష, విశ్వాసఘాతుక, విధ్వంస సభలు పెట్టాలె' అంటూ శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఫైర్ › 11వ పేజీలో

### ఎస్సీ, ఎస్టీలకు వాహనాల రాయితీ నిలిపివేత

- పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ › 11
- డ్రైవర్లను ఓనర్లుగా మార్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం

### మెట్రో రెండో దశపై నీలినీడలు!

- భాగస్వామ్యానికి ప్రైవేటు సంస్థల అనాసక్తి
- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి స్పష్టీకరణ › 8
- కేంద్రం స్పందించినా పట్టాలెక్కడం కష్టమే
- రేవంత్ సర్కారు 20 వేల కోట్లు ఇస్తేనే అవకాశం

### నేటి నుంచి డిగ్రీ కాలేజీల నిరవధిక బంద్

- ఫీజు బకాయిల విడుదలకు డిమాండ్ › 11
- సర్కారుపై కాలేజీల యాజమాన్యాల కన్నెర్ర


